AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Cir.No.28/2022/SP/TS

Date: 14-09-2022

# పల్లెలో ఒక రోజు

(తేది: 02-10-2022)

ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం.

ప్రతి సంవత్సరం అక్టోబర్ 2 వ తేదీ నుండి అక్టోబర్ 20 వ తేది వరకు "స్వచ్ఛత నుండి దివ్యత" కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నాం. ఈ సంవత్సరం కూడా ప్రతి సంవత్సరం మాదిరి "స్వచ్ఛత నుండి దివ్యత" కార్యక్రమం నిర్వహిస్తూ, దక్షిణ జోన్ అధ్యక్షులు ప్రొఫెసర్ E. ముకుందన్ గారు సూచించిన ఈ క్రింది విధివిధానాలను పరిగణనలోనికి తీసుకొని అక్టోబర్ 2 వ తేదీన (గాంధీ జయంతి నాడు) "పల్లెలో ఒక రోజు" అనే కార్యక్రమాన్ని అన్ని సమితిలలో యథాశక్తి నిర్వహించుకుందాం.

**కార్యక్రమ నిర్వహణ విధి విధానాలు:**

1) భగవానుని శతజయంతి వేడుకలలో భాగంగా ఇప్పటికే గ్రామసేవ కొరకు ఎంపికచేసిన గ్రామంలో లేదా సమితికి అనుకూలంగా ఉన్న గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించవలెను.
2) సమితిలోని బాధ్యులైన సమితి సభ్యులతో "గ్రామసేవ కమిటీ" పేరుతో ఒక కమిటీ ఏర్పరచి, గ్రామంలో అన్ని కార్యక్రమాలు నిర్వహించే బాధ్యత అప్పగించవలెను.
3) "పల్లెలో ఒక రోజు" కార్యక్రమానికి ఈ కమిటీ పూర్తి బాధ్యత వహించగలదు ( కన్వీనర్ ఆధ్వర్యంలో)
4) సర్వమత భజనలతో గ్రామ వాతావరణాన్ని పవిత్రం చేయవలెను.
5) సరియైన జీవన విధానం, ఆరోగ్యం-పారిశుధ్యం, భగవన్నామ మహిమ అంశాలపై 45 నిమిషాల సత్సంగం ఏర్పాటు చేసుకోవచ్చును.
6) నగరసంకీర్తన నిర్వహించవలెను.
7) గ్రామంలో నారాయణసేవ నిర్వహించవచ్చును.
8) గ్రామస్థులలో ఆసక్తి ఉన్నవారితో మన సమితి టీమ్ సభ్యులు ఎల్లవేళలా మాట్లాడుతూ కార్యక్రమం నిర్వహణ గురించి వివరాలు తెలియపరచడం వలన ఎక్కువమంది గ్రామస్థులు భాగస్వాములు అగుటకు దోహదపడుతుంది.

9) సత్సంగం అనంతరం గ్రామస్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయవచ్చును.

10) గ్రామములో గుడి, బడి మరియు ఇతర స్థలములలో పారిశుధ్యసేవ నిర్వహించవచ్చును. ఇందులో సాయి యువతతోపాటు గ్రామయువతను భాగస్వామ్యం చేయడం ముఖ్యం. అనంతరం నారాయణసేవ నిర్వహించి హారతితో ముగించవలెను.

11) సమితి స్తోమతను బట్టి అర్హులకు గొడుగులు, పాదరక్షలు, పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులు, అమృతకలశం అందించడం లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించవలెను.

12) వీలున్న చోట స్వామివారి దివ్య వైభవం / సందేశంతో కూడిన వీడియో ప్రదర్శన.

13) గ్రామస్థులను పర్తియాత్రకు వచ్చేలా ప్రోత్సహించవలెను.
( 20 నుండి 50 మంది అర్హులైన గ్రామస్థులతో సమితి సభ్యులు ముగ్గురు ఉండి, పర్తియాత్ర నిర్వహించడం సులభం)

14) భవిష్యత్ ప్రణాళికలు గ్రామస్థులకు వివరించవలెను.

పై కార్యక్రమాల నిర్వహణకు, ఈ క్రింది ముందస్తు సన్నాహాలు చేసుకోగలరు.

1) సమితి మీటింగ్
2) గ్రామసేవ కమిటీ
3) కార్యక్రమాల నిర్వహణకు వనరుల సమీకరణ.
4) సేవాదళ్ ను సంసిద్ధత చేయడం.
5) సాయి యువత
6) గ్రామసేవలో గ్రామపెద్దలు, ముఖ్యులు పాల్గొనేందుకు ప్రణాళిక సిద్ధం చేయుట.
7) సమితి సభ్యులందరూ గ్రామసేవలో తప్పక పాల్గొనవలెను.
8) సంస్థ డ్రెస్ కోడ్ పాటించి, స్కార్ఫ్ ధరించి సేవలు నిర్వహించవలెను.
9) కార్యక్రమం పూర్తి కాగానే రిపోర్టుతో పాటు కొన్ని ఫొటోలు పంపించగలరు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్